# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 49 సోమవారం 30.03.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి



రాజేంద్రనగర్:తెలంగాణ కెరటం:మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం శ్రీనిధి 13వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మైక్రో ఫైనాన్స్ సంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీనిధి సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. శ్రీనిధి ఈ స్థాయికి ఎదగడం వెనుక ప్రతి మహిళా కృషి ఉందని చెప్పారు. శ్రీనిధిలో రుణ నిల్వ రూ.5,017 కోట్లు ఉందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో శ్రీనిధి రూ.154 కోట్ల నికర ఆదాయం పొందడం అభినందనీయమని, వాటాదారులకు 14 శాతం డివిడెంట్ డిక్లేర్ చేయడం సంస్థకే గర్వకారణమని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీలు చెల్లిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం నుంచి బస్సు యజమానుల దాకా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ రెండేండ్లలో రూ.57 వేల కోట్ల బ్యాంక్ రుణాలను అందజేశామని వవరించారు. శిల్పారామంలో కోట్ల విలువైన వ్యాపార సముదాయాన్ని మహిళా సంఘాలకు ఇచ్చామని గుర్తు చేశారు. అదేవిధంగా సమ్మక్క-సారలమ్మ జాతరలో మహిళా సంఘాలు రూ.6 కోట్ల పెట్టుబడులు పెడితే.. రూ.3కోట్లకు పైగా లాభాలు వచ్చాయని తెలిపారు. ఇప్ప పువ్వు లడ్డు రూపకర్త దివ్యదేవరాజన్ శ్రీనిధికి సీఈఓగా ఉండటం అదృష్టం అన్నారు. ఒకప్పుడు బ్యాంకులోకి వెళ్లాలంటే మహిళలు భయపడేవారని, ఇప్పుడు మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు క్యూ కడుతున్నాయని చెప్పారు. 67 లక్షల మంది సభ్యులుగా ఉన్న మహిళా సంఘాల సభ్యత్వం కోటి మందికి చేరాలన్నారు. మహిళలు అధికంగా బలపడినప్పుడే.. పేదరికం అంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ..



హైదరాబాద్ :తెలంగాణ కెరటం: కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు.రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి... గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన




హైదరాబాద్: తెలంగాణ కెరటం: తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని

## తెలంగాణలో రేపటి నుండి వానలు

తెలంగాణ : తెలంగాణ కెరటం: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు తెలిపింది. రేపటి నుంచి అంటే మార్చి 30, 31 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బలమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

**ఉరుములు, మెరుపులతో వర్షాలు ....**

వాతావరణ మార్పుల నేపథ్యంలో .... ఉత్తర, పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోనుంది. ముఖ్యంగా మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఈ జిల్లాల్లో తీవ్రమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం ఉంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం ... కొన్ని ప్రాంతాల్లో బలమైన గాలులు వీచడమే కాకుండా.. అక్కడక్కడా వడగండ్ల వాన కురిసే ప్రమాదం కూడా ఉంది. పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని అధికారులు సూచించారు.

**హైదరాబాద్‌కు ఊరట ....**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ విషయానికి వస్తే ... మార్చి 30, 31 తేదీల్లో నగరవాసులకు ఎండ వేడి నుంచి ఉపశమనం లభించనుంది. మధ్యాహ్నం తర్వాత ఆకాశం మేఘావృతమై, సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఒకసారి తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. దీనివల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ట ఉష్ణోగ్రతలు తగ్గి, వాతావరణం కాస్త చల్లబడుతుంది.

**రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి : వాతావరణశాఖ**

వడగండ్ల వాన, బలమైన గాలుల వల్ల పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో .... రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.




## అక్రమ మైనింగ్‌పై.. చర్యలు తీసుకోవాలి

### బీఆర్ఎస్ సభ్యుల నిరసన ప్రదర్శన

- అక్రమాలు జరిగినట్టు సీఎం రేవంత్ అంగీకారం
- అయినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు
- మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి
- మంత్రి కుటుంబాన్ని కాపాడేందుకు సీఎం యత్నాలు : కేటీఆర్

2

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌పై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఆదివారం నిరసన తెలిపారు. గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు సహా పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అక్రమాలకు పాల్పడిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

**తెలంగాణ కెరటం:**

## మంత్రిగారి స్కామ్‌ల లొల్లి..

# రాఘవపై.. రచ్చ!

**అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫైర్**

### అక్రమాలకు తెగబడ్డ ప్రైవేటు కంపెనీ

- రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై హౌస్ కమిటీ వేయాలి
- ముఖ్యమంత్రికి వాటా ఉందనే చర్యలు తీసుకోవడం లేదా?
- మంత్రి పొంగులేటి కుటుంబం స్కామ్ బయటపెట్టాం
- ఆధారాలు చూపడంతో ప్రభుత్వం బిత్తరపోయింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం
- మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలని ఆందోళన
- స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి బైఠాయింపు
- సీబీసీఐడితో విచారణ చేయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు
- అయినా ఆందోళన చేయడం సరికాదన్న స్పీకర్
- గన్‌పార్క్ వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ నిరసన, నినాదాలు

2

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయిలో కొనసాగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై హౌస్ కమిటీ వేయాలని నినాదాలు చేశారు. అంతకుముందు రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సభలో ఇదే అంశంపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీసింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి కుటుంబం చేసే స్కామ్ బయట పెట్టడంతో ప్రభుత్వం బిత్తరపోయింది. ముఖ్యమంత్రి వాటా ఉన్నందుకు చర్య తీసుకోవడం లేదా? అక్రమం జరిగింది వాస్తవమని ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పొంగులేటి దూరపు బంధువులదని ముఖ్యమంత్రి అంటున్నారు. 2020 –22 వరకు పొంగులేటి చైర్మన్.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో ముఖ్యమంత్రి పొంగులేటి కంపెనీకి ఇచ్చారని కేటీఆర్ అన్నారు.

**తెలంగాణ కెరటం:**



## కాళేశ్వరంపై చర్యలేవీ?

### కిషన్‌రెడ్డికి చెప్పిన తర్వాత సలహాలివ్వండి

- కేసు సీబీఐకి అప్పగిస్తే సైలెంట్ అయ్యారు
- అసెంబ్లీలో కాంగ్రెస్, బీజేపీ మాటలు
- బీజేపీ సభ్యుల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసహనం

2

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. బీజేపీ చేసిన విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో సూచనలు ఇచ్చి పారిపోవడం బీజేపీ సభ్యులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై 48 గంటల్లోగా విచారణ చేస్తారని సీబీఐకి అప్పగిస్తే ఇంకా చర్యలు లేవన్నారు. ఇన్నినెలలవుతున్నా విచారణ ఇంకా ముందుకుపోలేదన్నారు. వెంకటరమణా రెడ్డి సలహాలు ఇచ్చే ముందు కేంద్రం చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. పారదర్శకత కోసమే తాము ఈ కేసును సీబీఐకి అప్పగించామని ఆయన చెప్పారు.

**తెలంగాణ కెరటం:**







• మంత్రిగారి స్కామ్‌ల లొల్లి..

# రాఘవపై.. రచ్చ!

## అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫైర్

- అక్రమాలకు తెగబడ్డ ప్రైవేటు కంపెనీ
- రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై హౌస్ కమిటీ వేయాలి
- ముఖ్యమంత్రికి వాటా ఉందనే చర్యలు తీసుకోవడం లేదా?
- మంత్రి పొంగులేటి కుటుంబం స్కామ్ బయటపెట్టాం
- ఆధారాలు చూపడంతో ప్రభుత్వం బిత్తరపోయింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం
- మంత్రి పొంగులేటిని భర్తరఫ్ చేయాలని ఆందోళన
- స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి బైఠాయింపు
- సీబీసీఐడితో విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు
- అయినా ఆందోళన చేయడం సరికాదన్న స్పీకర్
- గన్‌పార్క్ వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ నిరసన, నినాదాలు

**తెలంగాణ కెరటం,**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధ తీవ్ర స్థాయిలో కొనసాగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై హౌస్ కమిటీ వేయాలని నినాదాలు చేశారు. అంతకుముందు రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన చేపట్టారు. గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సభలో ఇదే అంశంపై ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నిలదీసింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి కుటుంబం చేసే స్కామ్ బయట పెట్టడంతో ప్రభుత్వం బిత్తరపోయింది. ముఖ్యమంత్రి వాటా ఉన్నందుకు చర్య తీసుకోవడం లేదా? అక్రమం జరిగింది వాస్తవమని ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పొంగులేటి దూరపు బంధువులదని ముఖ్యమంత్రి అంటున్నారు. 2020 22 వరకు పొంగులేటి ఛైర్మన్.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో ముఖ్యమంత్రి పొంగులేటి కంపెనీకి ఇచ్చారని కేటీఆర్ అన్నారు.

### ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి..

''రెండున్నర ఏళ్లుగా ప్రజలకు పనికివచ్చే ఒక్క పని కూడా ప్రభుత్వం చేయట్లేదు. మంత్రి పొంగులేటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.? మంత్రి కుటుంబన్నీ ఎందుకు కాపాడుతు న్నారు..? మైనింగ్ మంత్రి సిగ్గు పడాలి. ఎన్ని కోట్ల ప్రజాధనం వృధా చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు'' అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా భాగ్యలక్ష్మి మైనింగ్ కోకాపేట్‌లో ముఖ్యమంత్రి బంధువులది. ₹1800 కోట్లు ఆదాయం రావాలి.. వస్తున్నది ₹900 కోట్లు. మిగతావి ఎవరి జేబులోకి పోతున్నవి..? వేల కోట్ల అవినీతి చేయకపోతే ఎందుకు సభను వాయిదా వేసుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

### మెట్రోపై స్టేట్‌మెంట్ తప్పుగా ఉంది..

ప్రభుత్వం ఆడిస్తున్నట్టు బీజేపీ ఆడుతుందని కేటీఆర్ ఆరోపించారు. ప్రవేట్ భూముల్లో గుండాలను వేసుకొని కబ్జా చేస్తున్న వారిని మేము వదిలిపెట్టం. మెట్రో పై స్టేట్‌మెంట్ చాలా తప్పుగా ఉంది. ముఖ్యమంత్రి సభలో తప్పుడు లెక్కలు చెబుతున్నారు. 280 ఎకరాల ఎల్ అండ్ టీకి లీజుకి ఇచ్చాం.. ఆ భూమినీ కొట్టేయడానికి కుట్ర చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. రాయదుర్గం వద్ద మెట్రోకి కేంద్రం ఎందుకు అభ్యంతరం చెబుతుంది..? ఎల్ అండ్ టీ సీఎఫ్ఓనీ జైలులో వేస్తామని బెదిరించారు. ఇది పెద్ద కుంభకోణం. ప్రభుత్వం వినకపోతే గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ అన్నారు.

### స్పీకర్ అసహనం..

మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ నేతలు నిరసనకు దిగారు. స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి అక్కడ బైఠాయించారు. మైనింగ్ పై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందిస్తూ..స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీసీఐడీ విచారణ చేయిస్తామని చెప్పారు.. మళ్లీ హౌస్ కమిటీ కోసం డిమాండ్ చేయడం ఏం పద్ధతి.. బీఆర్ఎస్ నేతలకు ఇదేమైనా న్యాయంగా అనిపిస్తుందా అంటూ అసహనం వ్యక్తం చేశారు.

# కాళేశ్వరంపై చర్యలేవీ?

## కిషన్‌రెడ్డికి చెప్పిన తర్వాత సలహాలివ్వండి

- కేసు సీబీఐకి అప్పగిస్తే సైలెంట్ అయ్యారు
- కేంద్రం చర్యలు తీసుకునేలా చూడాలి
- అసెంబ్లీలో కాంగ్రెస్, బీజేపీ మాటలు
- బీజేపీ సభ్యుల తీరుపై సీఎం అసహనం



**తెలంగాణ కెరటం,** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. బీజేపీ చేసిన విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలో సూచనలు ఇచ్చి పారిపోవడం బీజేపీ సభ్యులకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై 48 గంటల్లోగా విచారణ చేస్తారని సీబీఐకి అప్పగిస్తే ఇంకా చర్యలు లేవన్నారు. ఇన్నినెలలవుతున్నా విచారణ ఇంకా ముందుకుపోలేదన్నారు. వెంకటరమణా రెడ్డి సలహాలు ఇచ్చే ముందు కేంద్రం చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. పారదర్శకత కోసమే తాము ఈ కేసును సీబీఐకి అప్పగించామని ఆయన చెప్పారు.

### కిషన్‌రెడ్డికి చెప్పే ధైర్యం లేదా

ఇక్కడ చర్యలు తీసుకునేట్లు చూసిన తర్వాతనే వెంకట రమణారెడ్డి సలహా ఇవ్వాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారదర్శకత కోసమే తాము కేసును సీబీఐకి అప్పగించామన్నారు. కేంద్రం చర్యలు తీసుకునేలా వెంకటరమణారెడ్డి సభలో సలహా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని చేసిన భూ దోపిడీ అక్రమాలపై హౌస్ కమిటీ వేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. హరీష్‌రావు బంధువులు ఓ కంపెనీని బెదిరించి భూములను లాక్కున్నారని ఆరోపించారు. కిషన్‌రెడ్డికి చెప్పి కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరిపించలేరా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి చెప్పే ధైర్యం వెంకటరమణారెడ్డికి లేదా అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

### పారిపోయే గుణం బీజేపీ సభ్యులకు లేదు

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి స్పందించారు. సభలో సూచన ఇచ్చిపారిపోయే గుణం బీజేపీ సభ్యులకు లేదని స్పష్టం చేశారు. 12 ఏళ్ల మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం హౌస్‌కమిటీ వేస్తారని భావిస్తున్నానని వెంకటరమణారెడ్డి తెలిపారు. కమిటీ వేయకపోవడం వల్లే బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారన్నారు. దానివల్ల సభ ఇలాగే జరగుతుందని మీరు(అధికార పార్టీ) బిల్లులు పాస్ చేసుకుంటారని వివరించారు.

# మానుక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## తెలంగాణలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలి టీడీపీ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 29 : టీడీపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44,వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల వ్యవధిలోనే అధికారంలోకి తెచ్చిన సంచలనం సృష్టించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు సమాన ఆస్తి హక్కు, బీసీ రిజర్వేషన్లు, పక్కా గృహ నిర్మాణం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, రైతులకు స్లాబుపై కరెంటు, మండలిక వ్యవస్థ రద్దు తదితర పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. తెలుగు ప్రజలకు రాజకీయ అవగాహన కల్పించిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రస్తుత టీడీపీ పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా ఆ సంక్షేమాలను రద్దు చేయకుండా కొనసాగిస్తున్నారని, ఆ ఘనత చంద్రబాబుకే చెందుతుందని అన్నారు. చంద్రబాబు చేపట్టిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలలో మహిళా జన్మభూమితో మహిళలకు రిజర్వేషన్స్ కల్పించారన్నారు. హైదరాబాద్ డెవలప్మెంట్, ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నిర్మాణం, బిజినెస్ స్కూల్స్ తో ఎన్నో లక్షల మందికి సాఫ్ట్వేర్ ఉద్యోగాలు కల్పించి, ప్రపంచంలో పేరుగాంచిన సాఫ్ట్వేర్ కంపెనీలను హైదరాబాదులో స్థాపించేటట్టు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కొరకు కృషి చేయాలని ప్రవీణ్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి రఫీ, కోరుట్ల మండల అధ్యక్షులు మారుతి, ప్రధాన కార్యదర్శి కటకం మహదేవ్, మల్లాపూర్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, కార్యదర్శి సాగర్, మెట్పల్లి మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, కార్యదర్శి రాజ్, కోరుట్ల టిడిపి నాయకులు రమేష్, వాసిం, సుల్తాన్, ధర్మరాజు, పోశయ్య, పెద్దిరెడ్డి, శేఖర్, తెలుగు మహిళ నాయకురాలు దివ్య, శాంత, కళ్యాణి, లక్ష్మి, పద్మ, సోనీ, విజయ, దుర్గ, గంగు, రాంబాయి, మల్లీశ్వరి, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో భేటీ అయిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 29 : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు జగిత్యాల జిల్లా, నియోజకవర్గ తాజా రాజకీయాలపై చర్చించారు.

# అక్రమ మైనింగ్‌పై.. చర్యలు తీసుకోవాలి

## బీఆర్ఎస్ సభ్యుల నిరసన ప్రదర్శన

- అక్రమాలు జరిగినట్టు సీఎం రేవంత్ అంగీకారం
- అయినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు
- మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలి
- మంత్రి కుటుంబాన్ని కాపాడేందుకు సీఎం యత్నాలు
- ఆగ్రహం వ్యక్తంచేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తెలంగాణ కెరటం,** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్‌పై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఆదివారం నిరసన తెలిపారు. గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, బీఆర్స్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు సహా పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అక్రమాలకు పాల్పడిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిన్న హరీశ్ రావు శాసన సభసాక్షిగా ఆధారాలు బయటపెట్టారు. అక్రమాలు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఒప్పుకున్నారు. మరి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ తో సీఎం రేవంత్ కూడా సంబంధం ఉందని ఆరోపించారు. అందుకే మంత్రి పొంగులేటిని రేవంత్ రెడ్డి వెనకేసుకొస్తున్నాడని మండిపడ్డారు. మంత్రి కుటుంబాన్ని కాపాడేందుకు సీఎం సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తప్పు చేయనప్పుడు విచారణను ఎదుర్కొనేందుకు భయమెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. మంత్రి పొంగులేటిని వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు.

# హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 29 : ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఫౌండర్ చైర్మన్ దేవానంద నాయుడు, నేషనల్ సెక్రెటరీ భూక్య శ్రీనివాస్ ల ఆదేశాల మేరకు శనివారం కోరుట్ల పట్టణంలో ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ (హెచ్ఆర్ అండ్ ఏసిఏ) నూతన కార్యాలయం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జిఎన్ నేషనల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఆకుల చందు, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెలంగాణ ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ నలీగంటి మల్లేశ్వరి, ఆర్జిఎన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ జి.మహిపాల్, నిజామాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ శ్యామ కిషన్, నిజామాబాద్ డిస్ట్రిక్ట్ బాల్కొండ ఇంచార్జ్ పల్లెం చిన్న గంగారంలు హాజరయ్యారు. సంస్థ ప్రతినిధులు నూతనంగా సభ్యులను చేర్చి, వారికి ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ సాంబార్ మహేష్, ఆర్జిఎన్ డిస్టిక్ ఉమెన్స్ వింగ్ డిప్యూటీ ఇంచార్జ్ సాంబార్ సంతోష, జగిత్యాల డిస్టిక్ ఉమెన్స్ వింగ్ ఇంచార్జ్ ముదిగొండ శిరీష, భోగ నాగేశ్వర్, మహమ్మద్ అబ్దుల్ మాజీద్, వోడ్నాల శ్రీనివాస్, ముదిగొండ గంగేశ్వర్, కొక్కుల గంగాధర్, మహమ్మద్ నసీదుద్దీన్, మహమ్మద్ ఇలియాస్ ఖాన్, ఆరెల్లి అర్జున్, మీర్జా కరీం బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఉత్సవ నిర్వహణ నూతన కమిటీ ఎన్నిక



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సంయుక్త కలెక్టర్ సమక్షంలో ఎస్సీ సంఘాల నాయకులు మరియు ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ప్రముఖ సామాజిక నాయకులు బాబు జగజీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి శ్రీ ఫిరంగి పాల్గొని కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు జిల్లా వ్యాప్తంగా వివిధ ఎస్సీ సంఘాల ప్రతినిధులు నాయకులు ఈ సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.అంతేకాకుండా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసి అందులో కోళ్ల శివ ను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి విస్తరింప చేయడం సామాజిక సమానత్వం కోసం కృషి చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. రాబోయే జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి అందరూ కలసి పనిచేయాలని నిర్ణయించారు.

# కొల్లాపూర్ లో ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడి

## 750 కిలోల నల్ల బెల్లం స్వాధీనం కేసు నమోదు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం ఎక్సైజ్ అధికారులు గోప్య సమాచారంతో మెరుపు దాడి నిర్వహించి 750 కిలోలు నల్లబెల్లాలని స్వాధీనం చేసుకున్నారు. ఈ నల్లబెల్లాలని అక్రమంగా సారా తయారీకి తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం వైపు ట్రాక్టర్ ద్వారా నల్లబెల్లాన్ని తరలిస్తున్న సమయంలో సిబ్బంది దాడి చేసి ట్రాక్టర్( టీఎస్ 31 22 90)ను సీజ్ చేశారు. ఈ ఘటన పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల తాండకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడి లో ఎక్సైజ్ సీఐ బి నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎస్సై మురళి, కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# చేసేది ప్రభుత్వ ఉద్యోగం వయా గల్లీ టు ఢిల్లీ డాన్స్



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29 .సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి నాగరాజు పంచాయతీ కార్యదర్శి సర్వారం, (అలియాస్ డాన్సర్ కాశి). కడు పేదరికంలో జన్మించి, చిన్నప్పటి నుంచి అనేక కష్టానష్టాలను అనుభవించి, కష్టపడి చదువుకొని, నేడు సర్వారం గ్రామపంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ,విధులు నిర్వహిస్తూనే, చిన్నప్పటినుండి డాన్స్ పై ఉన్న విపరీతమైన ప్రేమని, ఇష్టాన్ని చంపుకోలేక, ఖుషి,పట్టుదల, అకుంట దీక్ష, వీటన్నిటికీ తోడు టాలెంట్ ఉంటే సాధించలేనిది ఏమీ లేదంటూ నీరూ చూపించారు. కొత్తపల్లి నాగరాజు (అలియాస్ డాన్స్ మాస్టర్ కాశి) ఈనెల 20న ఢిల్లీ కేంద్రంలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ -2026 తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొని జాతీయస్థాయిలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు కాంపిటీషన్లో పోటీ పడగా మన తెలంగాణకు మూడు విభాగాల్లో డాన్స్, సింగింగ్, మరియు యాక్టింగ్ లో తన వంతుగా ముఖ్య పాత్రను పోషించి మూడు విభాగాల్లో కూడా బహుమతులను అందించడం జరిగింది. గరిడేపల్లి గ్రామం నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరుకు మంచి డాన్స్ పెర్ఫామెన్స్ చేసి మన గరిడేపల్లి గ్రామ పేరుని వినిపించేటట్లు చేసినా కొత్తపల్లి నాగరాజు గారికి మరియు వారి టీమ్ కి తెలంగాణ రాష్ట్రం తరఫున, గరిడేపల్లి గ్రామ ప్రజల తరఫున ఇంకా భవిష్యత్తులో కూడా అనేక డాన్స్ ఫర్ఫామెన్స్ లు చేసి, మంచి విజయాలు సాధించి, తనకు,మన గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలని, తను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగం లో కూడా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుతూ గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో..మెగా టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నీ - అంతర్ రాష్ట్రీయ స్థాయి పోటీలు మీనవోలులో ఏప్రిల్ 5 నుంచి ప్రారంభం



ఖమ్మం, మార్చి 29 (తెలంగాణ కెరటం): జిల్లాలోని మధిర నియోజకవర్గం పరిధిలో గల ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు గ్రామంలో ఏప్రిల్ 5 నుంచి స్థానిక పిల్లిబోస్ గ్రౌండ్ లో ముస్లి ఐక్య సంఘం ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్రీయ మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో ముస్లి ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇషా తీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ సాహెబ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్రికెట్ క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు ఈ టోర్నమెంట్ లో హాజరు కావాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించేందుకు గాను ఎంట్రీలు పంపవలసిన ఆఖరి తేదీ ఏప్రిల్ 3 కాగా అదే రోజు సాయంత్రం 6 గంటల లోపు ఎంట్రీ ఫీజు రూ. 1000 చెల్లించి నమోదు చేసుకోవాలని వారు సూచించారు. టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమానంగా రూ.75 వేలు, రన్నరప్ కు రూ.50 వేలు ఇవ్వడంతో పాటు సెమీ ఫైనల్ కు చేరుకునే ప్రతీ జట్టుకు రూ.10వేలు బహుమతిగా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ (మీనవోలు) స్థల దాత పిల్లిబోస్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు ప్రకటిస్తూ.. రిజిస్ట్రేషన్ సమయంలో పూర్తి నిబంధనల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్: 991294641, 9063531748, 9010828776, 7995945346 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలను పూర్తి చేసుకుంది. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి అడహక్ కమిటీ సభ్యులు టైగర్ రమేష్ కొప్పుల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసే సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఇంటింటికి సిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 10 వరకు జరిగే ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుని దేశాన్ని మతోన్మాద కార్పొరేట్ కబంధహస్తాల నుండి విముక్తి చేసి సమ సమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, అధికారం ఉన్న లేకున్నా గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్న పార్టీ సిపిఐ మాత్రమే అని భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నిరంకుశ నిజాం ను గద్దె దించడానికి సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది ఈ పోరాట స్ఫూర్తితో నేటికీ తెలంగాణ అంటే పోరాటల గడ్డగా బాసిల్లుతున్నదని, దేశంలో అనేక ప్రాంతాలలో దున్నేవాడికి భూమి కావాలని




భూసంస్కరణల కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐది అని ఆయన అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చిందని, అదేవిధంగా కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక కోడ్లను విద్యా ప్రవేటీకరణ ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులో టెలికాం గనులు, చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారు నేడు దేశంలో నెలకొన్న వరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర వ్రలోగవిుశక్తులు కోరుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారంకై జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఆనంద్ జి,జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య, మారేడు శివశంకర్, బండి లక్ష్మీపతి, పట్టణ నాయకులు గోపి చారి, కొత్త రామస్వామి, శేఖర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం వాహనదారుల భద్రతే ప్రధాన లక్ష్యం -:జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,








తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 29 తెలంగాణ రాష్ట్ర గౌరవ డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా, వికారాబాద్ జిల్లా మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏజేఆర్ గార్డెన్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, శిబిరాన్ని ప్రారంభించి, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఉండటం అత్యంత అవసరమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. డీజీపీ మార్గదర్శకత్వంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం మూడవ విడతలో భాగంగా జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు వాహనదారులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలు ఉన్నవారిని గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వెంకట్, ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘు రాములు,ఎంవిఐ శ్రీ లక్ష్మి, మోమిన్ పేట్ సర్పంచ్ సంధ్య, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు, స్థానిక ప్రజలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ లోక్ అదాలత్‌లో రికార్డు స్థాయిలో కేసుల పరిష్కారం: వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 28 నిన్న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ (28.03.2026) అత్యంత విజయవంతమైందని, గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పరిధిలో పోలీసులు, న్యాయశాఖ సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె కొనియాడారు. ?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మొత్తం 3195 కేసులు పరిష్కారం కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇందులో ముఖ్యంగా 441 ఎఫ్ ఐ ఆర్ కేసులు, 2694 (డీడీ) కేసులు, మరియు 60 ఈ-పెట్టి కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల మధ్య రాజీ కుదిర్చి, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తద్వారా సామాన్య ప్రజలకు సమయం మరియు ఖర్చు ఆదా అయ్యాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

సబ్-డివిజన్ల వారీగా చూస్తే, తాండూరు సబ్-డివిజన్ అత్యధికంగా 1686 కేసులను పరిష్కరించి



ప్రథమ స్థానంలో నిలవగా, పరిగి సబ్-డివిజన్ 846 కేసులు, వికారాబాద్ సబ్-డివిజన్ 631 కేసులను పరిష్కరించాయని ఎస్పీ గణాంకాలను వివరించారు. ఒక్క రోజే (28.03.2026) జిల్లా వ్యాప్తంగా 157 ఎఫ్ ఐ ఆర్ కేసులను పరిష్కరించి లక్ష్యానికి మించి ఫలితాలను సాధించామని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి, జిల్లాలో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించి ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించాలని అధికారులను కోరారు. చట్టపరమైన చిక్కుల నుంచి ప్రజలు విముక్తి పొందేందుకు లోక్ అదాలత్ ఒక మంచి వేదిక

అని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ?ఇంతటి భారీ స్థాయిలో కేసుల పరిష్కారానికి కృషి చేసిన అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,జిల్లా లోని సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉల్లాస్ మహిళ వయోజన విద్య పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ప్రాజెక్టు అధికారి దిసంధ్యారాణి




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 29 : నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఉల్లాస్ వయోజన విద్య పరీక్ష కేంద్రాన్ని సందర్శించి విద్యను అభ్యసించి పరీక్ష రాస్తున్న వయోజన మహిళలతో మాట్లాడుతూ చదువుకు వయసుతో సంబంధం లేకుండా ఎప్పుడైనా చదువుకోవచ్చు అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతంలో ఉంటున్న మహిళలు నిరక్షరాస్యత నుండి అక్షరాస్యులుగా మార్చాలని ఉద్దేశం అనంతరం పరీక్ష సెంటర్ లో ఏర్పాటు చేసిన వసతులను చూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపిఎం మాణిక్యం సీసీలు సాయన్న వెన్నెమురళి, పి ఓ ఏ లు సుమలత లత రూప స్వరూప మరియు మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక

సోమవారం 30.03.2026

## జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారగొండ మండలంలోని జూపల్లి గ్రామంలో ఈనెల 30న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు కోరారు. నాగర్కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన మండల మహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు.

## కల్వకుర్తి ఆర్టీసీ బస్ డిపో గేటు వద్ద ఆర్టీసీ ఉద్యోగులు గేట్ మీటింగ్




తెలంగాణ కెరటం కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 29 ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఉద్యోగులు 2025 లో జేఏసీ ఏర్పడి దశలవారీ ఉద్యమాలు నిర్వహించి ఆఖరి అస్త్రంగా మే 7 2025 నాడు సమ్మెకు సిద్ధపడుతున్న సమయంలో ఆర్టిసి రవాణా శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రధాన డిమాండ్లు పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దాటినప్పటికీ నేటికీ ఒక్క డిమాండ్ కూడా పరిష్కరించ నందున గేట్ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ తామస్ రెడ్డి, కన్వీనర్ సుద్దల సురేష్, కోశాధికారి యాదయ్య, బి యాదగిరి గ్యారేజ్ సిబ్బంది ఆర్టీసీ కండక్టర్స్ డ్రైవర్స్ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్ర కమిటీ సమ్మెకు ఎప్పుడు పిలుపునిచ్చిన సిద్ధంగా ఉండాలని ఉద్యోగులు నిర్ణయించుకున్నారు

## దళిత మంత్రులను అవమానిస్తే ఊరుకోం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): దళిత మంత్రులను అవమానిస్తే సహించబోమని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్పష్టం చేశారు.ఆదివారం అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవమానించడం పై ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మండిపడ్డారు. హరీష్ రావు, కేటీఆర్, తీరు దళితులపై కక్ష సాధింపుగా ఉందని, వారు ధ్వజమెత్తారు. మైనింగ్ అక్రమాలపై ఎవరి వద్ద ఆధారాలు ఉన్న సి బి సి ఐ డి కి అప్పగించాలని అంతేగాని వ్యక్తిగత దూషణ సరేంది కాదని హితవ్ పలికారు.

## సలేశ్వరం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం పరిధిలోని దట్టమైన నల్లమల్ల అడవి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి సలేశ్వరం జాతరకు ప్రత్యేక బస్సులు నడప నున్నట్లు నాగర్కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుంచి మూడో తేదీ వరకు ప్రత్యేక బస్సులు నడుపుతామని, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భవానీ సాహిత్య అకాడమీ,









తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ప్రతినిధి మార్చి 29: కరీంనగర్ ఆధ్వర్యంలో, వైరాగ్యం ప్రబాకర్ సంపాదకత్వంలో వెలువడిన "వందేమాతరం" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వామ్యమై, "వందేమాతరం" పై కవిత రచించి పంపి, ఆ పుస్తక ప్రచురణలో భాగస్వామ్యమైన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ మహిళా నాయకురాలు, సామాజిక కార్యకర్త, కవయిత్రి మరియు మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీమతి మంజుల పత్తిపాటి గారిని వారి సాహిత్య సేవలను అభినందిస్తూ ప్రశంసా పత్రంతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె పత్రికల ద్వారా తన ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్ పై దాడి ఘటన ఖండించిన వాసవి యువసేన నాయకులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 29): నిర్మల్ జిల్లాలో డాక్టర్ డాక్టర్ సంతోష్ రాజు పై జరిగిన దాడి ఘటనపై నాగర్కర్నూల్ జిల్లాలో వాసవి యువసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వాసవి యువసేన అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ గౌరవ అధ్యక్షుడు డివి నారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న వైద్యుడిపై దాడి జరగడం దారుణమని దాడిని తీవ్రంగా ఖండించారు. ఘటనలో పాలుపంచుకున్న నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. వైద్యులపై దాడులు జరగడం ఆందోళన కరమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.దాడికి పాల్పడిన వారిపై తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలు కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బిల్లా నందు. మాలిపెద్ది చంద్రశేఖర్, భాను ప్రకాష్, కిషోర్, సంతోష్, శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్నగ్రామ సర్పంచ్ యం.సాయప్ప గ్రామంలో లోవోల్టేజ్ సమస్యకు చెక్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా కొడంగల్ క్రైమ్ ప్రతినిధి మార్చి 28 నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో కొంతకాలంగా కొనసాగుతున్న తక్కువ వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ ఎం.సాయప్ప ముందడుగు వేశారు.గ్రామ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందిస్తూ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి సమస్యపై దృష్టి సారించారు.గ్రామంలో పలు ప్రాంతాల్లో తక్కువ వోల్టేజ్ కారణంగా ఇళ్లలో ఎలక్ట్రానిక్ పరికరాలు సరిగా పనిచేయకపోవడం,రైతులు ఇబ్బందులు ఎదుర్కొనడం వంటి సమస్యలు తలెత్తాయి.ఈ నేపథ్యంలో సర్పంచ్ స్వయంగా పరిస్థితిని పరిశీలించి,సమస్య తీవ్రతను అధికారులకు వివరించారు.దీంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో తనిఖీలు నిర్వహించి, అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టి వోల్టేజ్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు ప్రారంభించారు.గ్రామ ప్రజలు సర్పంచ్ సాయప్ప,ఉప సర్పంచ్ బీమమ్మ వార్డు మెంబర్లు తీసుకున్న ఈ చొరవపై హర్షం వ్యక్తం చేస్తూ,సమస్యలను వెంటనే పరిష్కరించే నాయకత్వాన్ని అభినందించారు.విద్యుత్ అధికారులు స్పందించి సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ గిరి నాయక్ వార్డు మెంబరు గోవిందు,చంద్రప్ప,నర్సిములు, లాలప్ప,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి పట్టణ స్లమ్ సమాఖ్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు......




తెలంగాణా కెరటం :కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, స్త్రీనిధి 13వ సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించగా 2024--2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యాపార నిర్వహణ, రుణాల తిరిగి చెల్లింపులో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పట్టణ సమాఖ్యగా రాష్ట్ర వ్యాప్తంగా మెట్‌పల్లి పట్టణ స్లమ్ సమాఖ్య (మెట్‌పల్లి పురపాలక సంఘం) ఎంపిక కావడం విశేషం. ఈ అవార్డును హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క, సంబంధిత అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మెప్మ సహాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, పట్టణ మిషన్ సమన్వయకర్త సోమిడి శివ కుమార్, సమాఖ్య అధ్యక్షురాలు బబ్బూరి లక్ష్మి, స్త్రీనిధి నిర్వాహకురాలు గంగాజల అవార్డును స్వీకరించారు. ఈ విజయంతో మెట్‌పల్లి పట్టణ సమాఖ్య రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు.....

## ఆరోగ్య భద్రతనిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేది ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ....




**కుత్బుల్లాపూర్** తెలంగాణ కెరటం,:అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరూ లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను ఆదివారం చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ లబ్ధిదారుడు గుద్దిటి రామాంజనేయులు తండ్రి జి. శ్రీరాములు కు 75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా మరొక లబ్ధిదారుడు 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన రాజబోయిన చంద్రయ్య తండ్రి ఆర్. రామయ్య కు 2.00 లక్షలు (రెండు లక్షల రూపాయలు) మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీమివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సుధాకర్, కిషోర్ చారి, శ్రీనాథ్, నార్లకంటి బాలయ్య, ఎర్వ సాయి కిరణ్ (బంటి), అర్షద్, ఎండీ. నసీరుద్దీన్, ఆంజనేయులు, రమణా రెడ్డి, కొత్త నర్సింహా రెడ్డి, జయం చారి, కళ్లెం శ్రీనివాస్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం కొండా సుజాతా ఆధ్వర్యంలో లో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు

**కీసర మండలం** తెలంగాణ కెరటం, మేడ్చల్ జిల్లా కీసర మండలం



నాగారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ అడక్ కమిటీ సభ్యులు కొండ జంగారెడ్డి ఆధ్వర్యంలో "29/03/2026 " తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి"44"వ సంవత్సరం సందర్భంగా నాగారం 5 వ డివిజన్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎన్ టి ఆర్ విగ్రహనికి పూల మాల వేసి జెండా ఎగరవేసి నివాళులు అర్పించడం జరిగింది. కొండా జంగా రెడ్డి మాట్లాడుతూ..టీడీపీ పార్టీ తెలుగు జాతి ఖ్యాతిని నలుదిశల వ్యాపింపచేసినా చేసినా పార్టీ తెలుగు దేశం పార్టీ. ప్రతి తెలుగు వాడు గర్వించ దగ్గ పార్టీ,గర్వపడే పార్టీ తెలుగు దేశం పార్టీ.నాటికి,నేటికి ప్రతి కార్యకర్తకు సమన్యాయం చేసినా పార్టీ ఉంది అంటే అది తెలుగు దేశం పార్టీ ఒక్కటే అని నాగారం మాజీ అధ్యక్షులు, మల్కాజ్ గిరి హడక్ కమిటీ సభ్యులు కొండా జంగా రెడ్డి టీడీపీ పార్టీ పై తన అభిమానాన్ని, అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ కాంసెన్సీ మాజీ ఇన్చార్జి సుంకర వెంకటేష్ , నాగారం మున్సిపాలిటీ ఐదో వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ కొండా సుజాత దమ్మెగూడ మాజీ అధ్యక్షుడు ఎన్ కృష్ణారావు , నాగారం ఉమాశంకర్ గౌడ్, ఎం. యాదిరెడ్డి , రంగారావు, బ్రహ్మం చౌదరి ,సదా , రాజేశ్, ఉదిష్ణ, భాస్కరరావు, శ్రీనివాస్, బార్గి , రాంబాబు, వాసు, ఏ. ఆంజనేయులు, చౌదరి శ్రీను, పీ.కోటేశ్వరరావు, వెంకటేష్ గౌడ్, గంగాధర్ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## జాతీయస్థాయి ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ 2025 కు ఎస్ ఐ ఆర్ ప్రేమ్ సాగర్ ఎంపిక



**కుత్బుల్లాపూర్** తెలంగాణ కెరటం, మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ నగరంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ 2025 కి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రేమ్ సాగర్ ఎంపిక అవడం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కు ఎంతో గర్వకారణంగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులతో కూడిన ప్రతిభ ఈ విభాగంలో ప్రేమ్ సాగర్ చోటు దక్కించుకున్నారు. ప్రేమ్ కుమార్ ఎంపికపై జీడిమెట్ల సిఐ మల్లేష్ సంతోషం వ్యక్తం చేస్తూ ప్రేమ్ సాగర్ ఎంతో క్రమశిక్షణ, విధి పట్ల చూపే నిబద్ధతే ఈ స్థాయికి చేర్చాయని ఈ సందర్భంగా అన్నారు. పోలీస్ దర్యాప్తులో అత్యంత కీలకమైన ఆరు విభాగాలలో ప్రేమ్ సాగర్ తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 1) క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ 2) క్రిమినల్ చట్టాలు 3) లిఫ్టింగ్ ఎ ప్యాకింగ్ హ్యాండ్లింగ్ 4) వేలిముద్రల విశ్లేషణ 5) మెడికో-లీగల్ మౌలిక పరీక్షలు 6) పరిశోధనకు శాస్త్రీయ సహాయం గతంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలలో ప్రేమ్ సాగర్ విశిష్ట ప్రతిభ కనబరిచి రెండు బంగారు పథకాలు, ఒక వెండి, ఒక కాంస్య పథకం కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో సాధించిన అదే స్ఫూర్తి,పట్టుదలతో జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించి తెలంగాణ పోలీస్ కీర్తిని దశదిశలుగా చాటాలని జీడిమెట్ల పోలీస్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net